


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 194 | 22-08-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

కాంగ్రెస్ అంటేనే..
ప్రజా ప్రభుత్వం

ప్రజల శ్రేయస్సు కోసం
నిరంతరం కృషి

మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

వార్త 2లో

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్

# సుదర్శన్ రెడ్డి నామినేషన్

### నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు.

వార్త 2లో





2 లో..

## కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం

కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు.



వార్త 2లో

## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

ఇంట్లో పంచాయితీని
బయట చూపిస్తున్నారు

కేటీఆర్ వ్యాఖ్యలపై
మంత్రులు సీతక్క
పొన్నం ఫైర్

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ప్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫ రాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు.


2 లో..



## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి : విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్



మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.



2 లో..

## కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

చర్చలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

## లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ



న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

### కాంగ్రెస్ అంటేనే.. ప్రజా ప్రభుత్వం

### ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి

### మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

### ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు

### కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

**బెల్లంపల్లి, అక్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్–బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తెలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం మాట్లాడారు. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం

### మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

# భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

### అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ

**న్యూఢిల్లీ,**

భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

# యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

### సొమ్మసిల్లిపడిపోయిన రైతు.. తలకు గాయాలు

**మహబూబాబాద్,**

: రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

### విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

### ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

### చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు

## విమర్శల్లో బజారు భాష తగదు

రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వది లేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి. రాజకీయాల్లో బజారు భాష రాకుండా చూస్తే మంచిది.

# అదుపులోకి రాని బంగారం ధరలు

## యధావిధిగా ధరల దోబూచులాట

న్యూఢిల్లీ

దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. లక్ష దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 92-94 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అవే ఇప్పుడు నిజం అయ్యాయి. గుడ్ రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.37,220కు చేరుకుంది.

# విద్యుత్ షాక్ ఘటనలు దురదుష్టకరం

## కేబుల్‌వైర్లతో కరెంట్ లైన్లపై ఒత్తిడి : ముషారప్ అలీ

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలో విద్యుత్ షాక్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టంచేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపూర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబు ల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.

# అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించొద్దు

## ఏపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

హైదరాబాద్,

అధికారులపై దాడి చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలా కాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. మునుపటి పార్టీలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి క్రైస్తవ కుటుంబాలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట

## వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ




హైదరాబాద్

యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷-రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

## యూరియా కోసం రైతులకు అగచాట్లు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ,

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి.



యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరుల హల్‌చల్

బెల్లంపల్లి,

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లైంగిక వేధింపుల ఆరోపణల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా

తిరువనంతపురం,

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు మరోసారి కలకలం రేపాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ నట, మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే, ఆ నాయకుడు ఎవరన్నది ఆమె క్లారిటీ ఇవ్వలేదు. బీజేపీ మాత్రం ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మమ్కూతతిల్‌గా తెలిపింది. ఈ ఆరోపణలతో రాహుల్ కేరళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామాపై ఎలాంటి ఒత్తిడీ లేదని, వ్యక్తిగత బాధ్యతగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

న్యూఢిల్లీ,

భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పేదలపక్షపాతి... జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగీవ్రంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుక ుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టా యి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనా యుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి.**

2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

## పెద్దారెడ్డికి హైకోర్టు షాక్

### తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి నిరాకరణ

అమరావతి,

వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు డివిజన్ బెంచ్ షాక్ ఇచ్చింది. తాడిపత్రి వెళ్లేందుకు ఆయనకు భద్రత కల్పించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దారెడ్డికి నోటీ-సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై అనంతపురం ఎస్పీ జగదీష్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ పిటీ-షన్ దాఖలు చేశారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేసింది.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద

నంద్యాల,

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరిగింది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 4,69,482 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం నుంచి 4,41,237 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,192 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పది స్పిల్ వే గేట్లను 14 అడుగులు ఎత్తి 3,45,730 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా ప్రస్తుతం 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది.

## కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

### ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
### మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
### యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
### అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్

హైదరాబాద్,

ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్‌ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేడు.మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

## బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

హైదరాబాద్,

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

### ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు

జనగామ,

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన జనగామ-సూర్యాపేట హైవేపై వడ్డిచర్ల వద్ద బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వడ్లపూడికి చెందిన దద్దోజు సురేశ్, దివ్య దంపతులు తమ పిల్లలు లోక్షణ, మోక్షజ్ఞ లతో కలసి స్వగ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం భార్యపిల్లలతో కలిసి బొలెరో వాహనంలో కరీంనగర్‌కు బయల్దేరారు. మార్గంమధ్యలో లింగాల ఘనపురం మండలం వడ్డిచర్ల నక్షత్ర గార్డెన్ వద్ద వారి వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. సురేశ్ అక్కడికక్కడే మృతిచెందగా.. దివ్య 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్‌లోని ఓ గ్రానైట్ కంపెనీలో సురేశ్ పనిచేస్తున్నారు.

## కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

### సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత
### భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక

హైదరాబాద్,

భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు

నిజామబాద్,

నిజామాబాద్ జిల్లాలె ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపుగా అన్ని చెరువులు నిండాయి. ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఓ బోరుబావి నుంచి ఎలాంటి విద్యుత్ మోటార్ వేయకుండానే నీరు ఉబికి వస్తోంది. గత మూడు రోజుల నుంచి మోటార్ ఆన్ చేయకుండానే తన పంటపొలంలో ఉన్న వ్యవసాయ బోరుబావి నుంచి నీరు వస్తోందని నవీన్ అనే రైతు తెలిపారు. వర్షాలు అధికంగా కురవడంతో భూగర్భంలో నీటి మట్టం పెరిగి బోరు నుంచి నీరు ఉబికి వస్తోందని రైతు చెప్పారు. ఈ ఘటనతో స్థానిక రైతులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే నీటి నిల్వల కారణంగా ఇలా జరుగుతుందని అధికారులు అన్నారు.

## మోసం కేసులో 'వ్యూహం' నిర్మాత దాసరి కిరణ్ అరెస్ట్

హైదరాబాద్,

'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో నమోదైన ఫిర్యాదుతో విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దాసరి కిరణ్‌ను విజయవాడకు తరలించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉంటు-న్న దాసరి కిరణ్ బంధువు గాజుల మహేశ్ ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఆయన వద్ద నుంచి కిరణ్ రూ.4.5కోట్లు- అప్పుగా తీసుకున్నారు. తిరిగి ఇవ్వాలని మహేశ్ అనేక సార్లు అడిగినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈనెల 18న విజయవాడలోని కిరణ్ కార్యాలయానికి మహేశ్, ఆయన భార్య వెళ్లారు. అక్కడ కిరణ్ అనుచరులు దాదాపు 15 మంది వారిపై దాడి చేశారు. దీంతో మహేశ్ విజయవాడ పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

విజయవాడ,

:కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు- మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఖమ్మం,

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు రెవెన్యూలో నర్సింహాపురంలో నీట మునిగిన పత్తి చేలను ఆయన రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ మండలంలో వర్షాల కారణంగా నల్లరేగడి నేలలు ఊట పెట్టి నీరు నిలిచాయన్నారు. రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంటల బీమా లేకపోవడంతో ఒక్కో ఎకరానికి రూ.50 వేలు రైతులు నష్టపోయారని అన్నారు.

## కర్నూలు జిల్లా చిగిలిలో విషాదం

### నీటికుంటలో పడి ఆరుగురు విద్యార్థుల దుర్మరణం

కర్నూలు,

ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో విషాదం చోటు-చేసుకుంది. నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే. ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు.చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే, ఇటీ-వల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. మరో విద్యార్థి గ్రామస్థులకు ప్రమాదం గురించి సమాచారం ఇచ్చాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలిలో విషాదం నెలకొంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

## కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

## క్రికెటర్ సునీల్ గవాస్కర్

ముంబై,

ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో



ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్


ముంబై,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు.

# ఆసియా కప్ ఎంపిక శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం

## మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

ముంబై,

యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-



మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం



దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.



# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

ముంబై,

టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్



వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.



# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్




కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ా%' అని




ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.

అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# వారాహి డయగ్నోస్టిక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

అక్షరకలం, పటాన్ చెరు :




అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో వారాహి డయగ్నోస్టిక్స్ సెంటర్ ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో డయగ్నోస్టిక్స్ సెంటర్లు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలతో ప్రజలకు తక్కువ ధరల్లో వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటం స్థానికులకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.బీరంగూడ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని బీరంగూడ చుట్టుపక్క ప్రాంతాల వారికి రేడియాలజీ గైనిక్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డయాగ్నొస్టిక్ నిర్వాహకులు అన్వేష్ రెడ్డి, కోలాన్ రామకృష్ణారెడ్డిలు తెలిపారు.



# హేమాచలం ఆలయ నూతన ఈఓ గా మహేష్..

మంగపేట, ఆగస్టు 21 (అక్షర కలం ):

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నూతన కార్యనిర్వాహణ అధికారిగా ఆర్ మహేష్ గురువారం విధుల్లో చేరారు. ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న సత్యనారాయణ స్థానంలో ఆర్ మహేష్ ను ఇంచార్జ్ కార్యనిర్వాహణ అధికారిగా నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. కాగా ఇన్ని రోజులు బాధ్యతలు నిర్వహించిన సత్యనారాయణ మహేష్ కు ఆలయ



బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రాజశేఖర్ శర్మ పవన్ కుమార చార్యులు ఈశ్వర్ చంద్ శర్మలతో పాటు ఆలయ సిబ్బంది నూతన కార్య నిర్వహణ అధికారి మహేష్ కు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గత కార్యనిర్వహణాధికారి సత్యనారాయణను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్ పాల్గొన్నారు.

# నల్గొండ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌ను పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :

గురువారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నల్గొండ మున్సిపాలిటీ తో పాటు ,కనగల్ , తిప్పర్తి మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించి ఇసుక ,మేషన్ల సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరైన మొత్తం గృహాలు గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఎం పీడీవోలపై ఉందని, ఈ



పురోగతిపై గృహనిర్మాణ శాఖ అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల వారిగా సమీక్ష సందర్భంగా నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 గృహాలు కేటాయించగా, మొదటి ,రెండో విడతలో 3337 గృహాలు మంజూరు చేయడం జరిగిందని ,అందులో 1129 గ్రౌండ్ కాగా, బేస్మెంట్ స్థాయిలో 1037 రూఫ్ లెవెల్ స్థాయిలో 67 ,పూర్తి దశలో 25 ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలోని మండలాల ప్రత్యేక అధికారులు, గృహ నిర్మాణ ఇంజనీర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. గృహాలు నిర్మించుకోనెందుకు సుముఖత లేని లబ్ధిదారుల నుండి సమ్మతి తీసుకోవాలని చెప్పారు. పూర్తయిన గృహాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ ,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఈ సమావేశానికి హాజరయ్యారు .



అక్షరకలం
తెలుగు దినపత్రిక





## కమనీయంగా ‘కన్యాకుమారి’

‘

ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. శ్రీచరణ్, గీత్ నటన ఆర్గానిక్‌గా ఉంది. కచ్చితంగా మంచి సినిమా అవుతుందనిపించింది.’ అని హీరో సిద్దు జొన్నలగడ్డ అన్నారు. మధుశాలిని సమర్పకురాలిగా గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం ‘కన్యాకుమారి’. సృజన్ అట్టాడ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేసిన సిద్దు జొన్నలగడ్డ చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. సినిమా చాలా బాగా వచ్చిందని, బన్నీవాస్ సపోర్ట్‌తో సినిమాను విడుదల చేస్తున్నామని మధు శాలిని చెప్పారు. ఇందులోని పాత్రలన్నీ రియల్‌లైఫ్‌లోంచి తీసుకున్నవేనని, ప్రేక్షకులకు గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇదని దర్శక,నిర్మాత సృజన్ పేర్కొన్నారు. ఇంకా చిత్రబృందంతోపాటు శశికుమార్ తిక్క కూడా మాట్లాడారు.



## యాటకు కదిలే ఘాటీ..



తనదైన దారిలో వెళ్తూనే, తనకుతాను కొత్తగా ఆవిష్కరించుకునేందుకు దర్శకుడు క్రిష్ (జాగర్లమూడి రాధాకృష్ణ) చేసిన ప్రయత్నమే ‘ఘాటీ’. చాలామందికి తెలియని ఓ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నారు క్రిష్. ఉత్తరాంధ్రలో గంజాయిని, ఒకచోటు నుంచి మరొక చోటుకు తరలించే ఓ తెగ జీవన విధానాన్ని ఈ సినిమాలో చూపించనున్నారాయన. అనుష్కశెట్టి ప్రధాన పాత్ర పోషించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామాలో విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. ‘దస్సోరా.. దస్సోరా.. హూ.. తూరుపు కనుమల నడుమింటి.. కారడవుల్లో కాలెట్టి.. సిరుతై ఉరికే యమ జట్టీ.. యాటకు కదిలే ఘాటీ..’ అంటూ ఘాటీల జీవన విధానానికి అద్దం పట్టేలా ఈఎస్ మూర్తి రాసిన ఈ పాటను సాగర్ నాగవెల్లి స్వరపరచగా, గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ ఆలపించారు. అనుష్క, విక్రమ్‌ప్రభు, ఇంకొందరు ఘాటీలు కలిసి గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల నుంచి తప్పించుకున్న సీన్స్ ఈ పాటలో కనిపిస్తున్నాయ్. వైవిధ్యమైన యాక్షన్ డ్రామా ఇదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: మనోజ్‌రెడ్డి కాటసాని.

## ప్రేక్షకుడు ఎమోషన్‌తో బయటకు వస్తాడు..

శివ కందుకూరి హీరోగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం ‘చాయ్ వాలా’. ప్రమోద్ హర్ష దర్శకుడు. రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్.పాపుడిప్ప నిర్మాతలు. ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా టీజర్‌ను బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ‘నా చాయ్ విలువ రూ.15.. అంతకన్నా ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా.. నా విలువ పడిపోతుంది..’ అంటూ రాజీవ్ కనకాల చెప్పిన డైలాగ్‌తో టీజర్ మొదలైంది. తండ్రీ కొడుకుల మధ్య సీన్లు, లవ్ ట్రాక్.. ఇవన్నీ టీజర్‌లో కనిపిస్తున్నాయి. ఈ సినిమా చూసిన ప్రేక్షకుడు ఎమోషన్‌తో బయటకు వస్తాడని నిర్మాత రాజ్ కందుకూరి చెప్పారు. ఈ సినిమా చూసిన ఎవరికైనా తన తండ్రితో కాసేపు మాట్లాడాలనిపిస్తుందని హీరో శివ కందుకూరి అన్నారు. ప్రతి మనిషి జీవితంలోని సంఘటనలే ఇందులోనూ ఉంటాయని దర్శకుడు తెలిపారు. .



## స్పెషల్‌రోల్ ఖాయమేనట?

రజనీకాంత్ ‘జైలర్ 2’లో బాలకృష్ణ ప్రత్యేక పాత్రలో కనిపించబోతున్నారన్న వార్త వచ్చిన నాటి నుంచీ బాలయ్య అభిమానులేకాదు, సగటు ప్రేక్షకుడు సైతం ఆ కాంబినేషన్‌ను చూడాలని ఉవ్విళ్లూరారు. ఇంతలోనే అవన్నీ పుకార్లని, ‘జైలర్ 2’లో బాలయ్య నటించడం లేదని కొన్ని వెబ్‌సైట్లు రాశాయి. దాంతో అంతా నీరుగారిపోయారు. అసలు నిజంపై ఇంకా ఎవరికీ క్లారిటీ లేదు. అయితే.. తాజా చెన్నై సమాచారం ప్రకారం. బాలకృష్ణ ‘జైలర్ 2’లో నటించడం ఖాయమేనట. ఇందులో ఆయన ఓ పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా కనిపించబోతున్నారట. కాకపోతే.. సెట్‌లోకి బాలయ్య ఎంట్రీకి ఇంకాస్త సమయం ఉందని, ప్రస్తుతం రజనీకాంత్‌పై దర్శకుడు నెల్సన్ కీలక సన్నివేశాలను తెరకెక్కించే పనిలో ఉన్నారని, ‘జైలర్’ని మించిన ఎమోషన్స్, ఎలివేషన్స్ ‘జైలర్ 2’లో ఉంటాయని తెలుస్తున్నది. మరోవిషయం ఏంటంటే.. ‘జైలర్’లో స్పెషల్‌రోల్స్‌లో కనిపించిన మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ ‘జైలర్ 2’లో కూడా ఉంటారట.





## యువతరం మెచ్చేలా లిటిల్ హార్ట్స్

‘ లిటిల్ హార్ట్స్’ అనగానే ‘ప్రేమించుకుందాం రా’ సినిమా గుర్తొచ్చింది. అందులో వెంకటేశ్ చేతిలో ఉన్న లిటిల్ హార్ట్స్ ప్యాకెట్ మదిలో మెదిలింది. టీజర్ చాలా బావుంది. సినిమా తప్పకుండా హిట్ అవుతుందనిపిస్తుంది.’ అని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. మౌళి తనూజ్, శివానీ నాగారం జంటగా నటించిన చిత్రం ‘లిటిల్ హార్ట్స్’. సాయి మార్తాండ్ దర్శకుడు. ఆదిత్య హాసన్ నిర్మాత. ఈటీవీ విన్ ప్రొడక్షన్స్‌లో సినిమా రూపొందింది. సెప్టెంబర్ 12న నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వారా ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్న అనిల్ రావిపూడి, టీజర్‌ని విడుదల చేసి మాట్లాడారు. కుటుంబసమేతంగా చూడదగ్గ సినిమా ఇదని హీరో మౌళి చెప్పారు. రెండుగంటలపాటు ఈ సినిమా అందర్నీ అలరిస్తుందని దర్శకుడు తెలిపారు. ఇంకా బన్నీ వాస్, ఆదిత్య, సాయికృష్ణ, నితిన్‌రెడ్డి, శివాని, రాజీవ్ కనకాల, వంశీ నందిపాటి, సింజిత్, సూర్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల పట్ల చదువు ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి ఐటీడీఏ పీవో రాహుల్

**అక్షర కలం/ కల్లూరు:**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

గురువారం నాడు కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే స్టోర్ రూమ్ మరియు స్టాక్ రూమ్ విద్యార్థినిలకు వండిన





ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల యొక్క చరిత్ర స్టేట్ లెవెల్ లో మార్మోగిపోయిందని, విద్యార్థినిలకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు కంప్లైంట్ లు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని, మెనూ ప్రకారము పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వండిన ఆహారము ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. పిల్లలకు వంట చేయడానికి అందించే ఆహార సామాగ్రి పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వంట చేసే సిబ్బందికి అందజేయాలని, వంట చేసే సిబ్బంది వంట పాత్రలను ఒకటికి రెండుసార్లు కడిగి పూర్తి స్థాయిలో శుభ్రమైన తర్వాతనే వంట చేయాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల పరిసరాలలో రాత్రిపూట విష పూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున పిల్లల ఎవరు బయటికి రాకుండా చూడాలని అన్నారు. హెచ్ఎం ఉపాధ్యాయులు అందరూ స్థానికంగా ఉండాలని, ఏఎన్ఎం ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, హెచ్ఎం శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశపు అతిపెద్ద సిఎస్ఆర్ సమ్మిట్ కోసం పోస్టర్ ఆవిష్కరణ - నవంబర్ 8న హైదరాబాద్‌లో సమ్మిట్

**హైదరాబాద్, అక్షర కలం ఆగస్టు 21:**

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) సమ్మిట్‌కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ గౌరవ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఇవాళ ఆవిష్కరించారు. ఈ సమ్మిట్ నవంబర్ 8న హైదరాబాద్‌లో జరగనుంది.ఈ ప్రఖ్యాత సమ్మిట్‌లో ప్రముఖ కార్పొరేట్ నాయకులు, సిఎస్ఆర్ నిపుణులు, అభివృద్ధి రంగ నిపుణులు మరియు పాలసీ మేకర్లు పాల్గొనబోతున్నారు. సామాజిక ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి మరియు సహకార భాగస్వామ్యాలపై ప్రభావవంతమైన చర్చల కోసం ఇది ఒక వేదికగా నిలవనుందిపోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఈ సమ్మిట్‌కు హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకున్న నిర్వాహకులను అభినందించారు. దేశ నిర్మాణంలో సిఎస్ఆర్ పాత్రను ప్రస్తావిస్తూ, వివిధ రంగాల నుండి వచ్చిన భాగస్వామ్యాలు సామాజిక ప్రభావాన్ని కలిగించడంలో కీలకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సిఈఓ శ్రీ గోనరెడ్డి, ఈవెంట్ లైసెన్సీ శ్రీ ఎదుడొడ్ల వినిల్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ జీవన్ రెడ్డి గారు పాల్గొని ఈ సమ్మిట్‌ను దక్షిణ భారతదేశ సిఎస్ఆర్ రంగంలో ఒక మైలురాయిగా మార్చాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ రాబోయే సమ్మిట్‌లో వినూత్న సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రదర్శించడంతో పాటు, ఉత్తమ అనుభవాలను పంచుకోవడానికి, వివిధ రంగాలలో భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడానికి ఇది ఒక శక్తివంతమైన వేదికగా మారనుంది.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర కలం / ప్రతినిధి :**





గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ కే నర్సింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ అధికారుల,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని,చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని,నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డివిజన్ స్థాయిలో, మండల స్థాయి లో ఆర్డీవోలు, డిఎస్పీలు తమ సిబ్బంది చే క్షేత్ర స్థాయి పర్యటన చేపించి తర్వాత కార్య చారణ రూపొందించుకోవాలని,ఎంపీడీవోలతో,గ్రామపంచాయతీ అధికారులతో జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు,ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు. పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో,మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని,నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతిభద్రలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది కాబట్టి పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణ కొరకు కొన్ని నిబంధనలు ఉంటాయని,వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని,నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు. నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా, మొబైల్ ఉపయోగించకుండా,నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని,ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వ ,కృపాకర్ , రుక్మారావు, రాజేశ్వరరావు, నరసింహారావు,పాండురంగ చారి,విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు కారింగుల ఉపేందర్,విజయ్ కృష్ణ,షేక్ ఫరూక్,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుతం వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, నిమజ్జనం చేసే సద్దలచెరువు వద్ద ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుపై గుంతలు పూడ్చాలని,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీవోలు, డిఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు,భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృపాకర్, రుక్మారావు,రాజేశ్వరరావు, రమేష్,నరసింహారావు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కారింగుల ఉపేందర్,కార్యకర్తలు, హాజరయ్యారు.

# చిట్యాల లో వైభవంగా బోనాల జాతర

## గ్రామదేవతలు ముత్యాలమ్మ పెద్దమ్మ మారమ్మ లకు బోనాలు సమర్పించిన మహిళలు





**చిట్యాల, ఆగస్టు 21 /అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రం లో బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పట్టణం ల్లో ఉన్న గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పెద్దమ్మ ఎల్లమ్మ మారెమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. చిట్యాల లో పోతురాజు వేషధారణలతో యాదవ కులస్తులు ప్రతి ఇంటి నుండి బోనాల తీసి ఊరేగింపుగా మహిళలు బోనాల పండుగను ప్రజలు ఘనంగా గురువారం సాయంత్రం నిర్వహించారు. పట్టణం లో ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం చివరి గురువారం రోజు కావడంతో గ్రామ దేవతలకు గ్రామం లో ఇంటికి ఒక్క బోనం చొప్పున మహిళలు తీసుకవచ్చి గ్రామస్థులందరూ ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపాలిటీ లో ఉన్న ప్రజలు సుఖ సంతోషాలతో చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని. పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని ,ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఆర్థిక తోడ్పాటునివ్వండి

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఆర్థిక తోడ్పాటునందించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కోరారు. గురువారం కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్ లతో పార్లమెంట్ కు వెళ్లి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఈ మేరకు కలిశారు. తెలంగాణకు సంబంధించిన కీలక ఆర్థిక విషయాలపై చర్చించడంతోపాటు.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తప్పక ఆర్థిక సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# అధికారుల తీరు భేష్ .,...



**మంగపేట, ఆగస్టు 21 ( అక్షర కలం ) :**

ఓ పక్క ఎడతెరిపి లేని వర్షాలు, మరోపక్క గోదావరి వరదలతో మండలంలో జనజీవనం అతలాకుతలం అయిన నేపథ్యంలో గత వారం రోజులుగా మండలంలోని వివిధ శాఖల అధికారులు వ్యవహరించిన తీరు అభినందనీయం. వర్షాలు, వరదలతో మండలంలోని లోతట్టు ప్రాంతాలకు ముప్పు ఉండటంతో లోతట్టు ప్రాంతానికి చెందిన ప్రజలను అప్రమత్తం చేస్తూ ముంపు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు పునరావాస కేంద్రంలో వరద బాధితులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) , జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తదితరుల ఆదేశాలు, సూచనల మేరకు మండలంలోని రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో మండలంలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో వర్షాలు, గోదావరి వరదల వలన మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్.సూరి, మండల ప్రత్యేక అధికారి సిద్దార్థ రెడ్డి, ఎంపీడీవో బద్రు నాయక్, ఎంపీఓ శ్రీనివాస్ , మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు తమ తమ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులతో, సిబ్బందితో టీం వర్క్ గా పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. భారీ వర్షాలు, గోదావరి వరదల సమయంలో మండలంలోని పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, సిబ్బంది వ్యవహరించిన తీరును మండల ప్రజలు అభినందిస్తున్నారు.



# గోధుమలు తొమ్మిది రోజులు నానబెట్టి పూజలు చేసి ఆచారంగా, ప్రజల సంక్షేమం కోసం జరుపుకునే కార్యక్రమం తీజ్

మంత్రి పొన్నం ప్రభాకర్









అక్షర కలం /ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బంజారా భవన్ లో జరిగిన గిరిజనుల తీజ్ ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోధుమల మొలకల బుట్టను బంజారా మహిళలతో కలిసి మంత్రి తలపై పెట్టుకున్నారు. అనంతరం గిరిజనులతో కలిసి నృత్యం చేసి అందరిని అలరించారు. 1978లో ఇందిరాగాంధీ గిరిజనుల అభ్యున్నతికి ఎస్టీ హోదా కల్పించారని మంత్రి తెలిపారు. గిరిజనుల్లో అభివృద్ధిలోకి వచ్చిన వారు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి, ఆర్థికంగా బలంగా ఉన్నవారు ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న వారికి సహకారం అందించాలన్నారు. విద్యా కటాక్షం, లక్ష్మీ కటాక్షం ఉన్నవాళ్లు పేదవాళ్ళకి అండగా ఉండాలని సూచించారు. తను శాసనసభ్యుడిగా అయ్యే ముందు సంఘం నిర్మాణ బాధ్యత తనదని చెప్పి 45 లక్షల రూపాయలు కేటాయించమన్నారు. బంజారా భవన్ పూర్తి చేసే బాధ్యత తనదని, పదేళ్లలో ఏం చేయని వారు మరో మూడేళ్లలో వచ్చి చేస్తామని అంటున్నారని ఎద్దేవ చేశారు. మేరమాయాడీ, సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో గిరిజనులకు అండగా ఉండి, కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. తేజ్ సందర్భంగా గిరిజనులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ రిజర్వేషన్ పెంపుకు ఈ నెల 25న సత్యాగ్రహ దీక్ష బీసీలంతా కదిలిరండి..... పిలిస్తే కాదు ..తెలిసే రావాలి.... మన బీసీల ...సత్తా చాటాలే జాతీయ బీసీ సంకేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్



అక్షర కలం /ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బీసీల ఆశా కిరణం రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న గారి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ 42% పెంపుకు ఈ నెల 25న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్టు ఆయన తెలిపారు కావున బీసీలంతా కదిలిరండి పిలిస్తే కాదు తెలిసే రావాలని ఆయన కోరారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా అన్న కృష్ణన్న గారి నాయకత్వంలో సత్యాగ్రహ దీక్షకు అధిక సంఖ్యలో విద్యార్థులు బీసీలు అంతా కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీసీ సోదరులారా రండి కదలి రండి రాజ్యాధికారాన్ని సాధిద్దాం సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేసేందుకు బీసీల సత్తా ఏంటో చాటాలని ఆయన పిలుపునిచ్చారు మన వాటా కోసం చేస్తున్న పోరాటానికి మన ముందు వరుసలో నిలవాలని బీసీలను కోరారులి ఈ సత్యాగ్రహ దీక్ష విజయవంతం అయ్యేందుకు రాష్ట్రంలోని బీసీలంతా అధిక సంఖ్యలో హాజిరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# 30 రోజుల కస్టడీ బిల్లు....

# ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిదర్శనం

అవినీతి వ్యతిరేకం కాదు.. విపక్షాలను అణచివేసే చర్య

చట్టపరమైన విధానాలను తప్పించుకునేందుకు ఎత్తుగడలు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి...

కామ్రేడ్ దొంగల కోటయ్య సంస్మరణ సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్ల ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన స్థానిక టేకులపల్లి గోశాల సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో తమ్మినేని ప్రసంగించారు. అవినీతి, మర్డర్లు, రేపు చేసినవారు ఎవరైనా శిక్ష పడే గొప్ప చట్టంగా సామాన్య జనం భావించే ఈ చట్టం... వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు.



## ప్రతిపక్షాలను అణచివేసే చర్య

ప్రతిపక్షాలను అణచివేసే చర్యల్లో భాగమే 130 రోజుల కస్టడీ బిల్లు అని తమ్మినేని తెలిపారు. బీజేపేతర పార్టీలు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ అస్త్రంలాంటిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనూ నాయకులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ కోర్టుల్లోనూ తనకు అనుకూల తీర్పులు ఇప్పించుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యే ఈ బిల్లు అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన వ్యక్తులను ఇంకోదారి లేక తొండిచేసి ఊడబీకేందుకే బీజేపీ ఈ కుట్ర చేస్తోందన్నారు. బీహార్లో 65 లక్షల ఓట్లను తీసివేశారని, దీనిలో ముస్లిం, క్రిస్టియన్, ప్రతిపక్ష పార్టీల ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో 35వేల ఓట్లు తీసివేస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గెలిచేదెట్టా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన తేజస్వీయాదవ్ ఓటే ఓటర్ లిస్టులో లేకపోవడం గమనార్హం అని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ సైతం బీజేపీ ఏజెంట్ మారిపోయి రాహుల్ గాంధీని అఫిడవిట్ ఇవ్వాల్సిందిగా కోరుతోందన్నారు. ఓ పార్టీలో గెలిచి ఇండో పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలుంటే స్పీకర్ నోటీసుకు పోయినాశాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా మంత్రి పదవులు సైతం ఇస్తున్నారని తెలిపారు. క్రిమినల్ నేరాలను విచారించే సీబీఐ, ఆర్థిక నేరాలను విచారించే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లను సైతం బీజేపీ చెప్పుచేతల్లో ఉంచుకుందన్నారు. మాయావతి, లబ్లూప్రసాద్యదవను ఆరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షాలను లోబర్చుకొని బీజేపీ కాళ్లమీద పడవేసుకునేందుకు ఈ బిల్లు దోహదపడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మురికున్న నేతలు బీజేపీలో చేరగానే నిర్మాతో శు ద్ధి చేసినట్టుగా ఆ పార్టీ తీరు ఉందన్నారు. ఎన్నిచేసినా ప్రతిపక్షపార్టీలు అధికారంలోకి వస్తే ఈ 30 రోజుల కస్టడీ కేసు ఆధారంగా దక్కలో వేసి అనర్హత వేటు వేస్తారన్నారు.

## పెట్టుబడిదారి లక్షణాల్లో భాగమే ఈ కుట్రలు



ఈ బిల్లు మోడీ బుర్రలో పుట్టిన ఆలోచనో... అమితే చేస్తున్న కుట్రో... ఏ సుప్రీంకోర్టో చేస్తున్న గారడీ కాదని పెట్టుబడిదారుల సహజ లక్షణమే ఇదని తమ్మినేని అన్నారు. ఈ విషయాన్ని 160 సంవత్సరాల క్రితమే మారి చెప్పాడని తెలిపారు. "పెట్టుబడిదారి సమాజం ప్రజాస్వామ్యాన్ని, ఓటుహక్కును, పార్లమెంట్ను, చట్టాన్ని, కోర్టును తన ప్రయోజనాలకు, కార్పొరేట్ శక్తుల లాభాలకు ఉపయోగపడేంతకాలం ఉపయోగించుకుంటుంది. ప్రజాస్వామ్యంగా గొప్పగా చెప్పుకుంటుంది. ఈ వ్యవస్థలేవీ నాకు ఉ పయోగం పడవనుకున్నప్పుడు రద్దు చేసుకుంటూ పోతుంది..' అన్నారు. ఈ ప్రజాస్వామ్య హనాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలా ఎంటగట్టే దమ్ము, ధైర్యం ఉ న్నవారు కమ్యూనిస్టులు అన్నారు. కమ్యూనిస్టుల అవసరం దేశానికి చాలా ఉందన్నారు. దురదృష్టవశాత్తు కమ్యూనిస్టుల శక్తి బలహీనంగా ఉందన్నారు. ఈ వైరుధ్యాన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దొంగల కోటయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## జాలీ దయ లేనివాడు కమ్యూనిస్టే కాదు...

కమ్యూనిస్టులను మించిన మానవతావాదులు ఎవరూ లేరన్నారు. కమ్యూనిస్టుల పై బూర్జువపార్టీలు జాలి, దయ లేని మనుషులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.. మనుషులందర్నీ ప్రేమించే లక్షణం కమ్యూనిస్టులదన్నారు. పేద, ధనిక, కుల, మత, లింగ తారతమ్యాలు లేని సమానత్వ ధోరణే కదా..! కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు కోపం, ద్వేషం పెట్టుబడిదారి వ్యవస్థపైనే అన్నారు. సమానత్వానికి ఆటంకం కల్పించే పెట్టుబడిదారి సమాజాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కమ్యూనిస్టుకు ఉండాల్సిన సహృద్భావపూరిత లక్షణాన్ని పునికిపుచ్చుకున్న వారే కోటయ్య అని పేర్కొన్నారు. జయాపజయాలు, ఆర్థిక తారతమ్యాలతో నిమిత్తం లేకుండా ఆశయ సాధన కోసం తుదికంటా నిలబడేవారు కమ్యూనిస్టులన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి ఉన్న నేత దొంగల కోటయ్యగారు అని తెలిపారు. అంతకుముందు కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ప్రజా సమస్యలపై పోరాడినా 30 రోజుల కస్టడీ కేసు పెట్టొచ్చు: బి.వెంకట్

ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుల పైనా 30 రోజుల కస్టడీ కేసు నమోదు చేయొచ్చని, తద్వారా వారు ప్రజాప్రతినిధిగా ఉంటే అనర్హత వేటు వేయొచ్చని వ్యవసాయ కార్మికసంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్ తెలిపారు, పోడుభూముల పోరాటాలు చేసినా, ఇండ్లస్థలాల కోసం ఉద్యమించినా, యూరియా కోసం రైతులు రోడ్డెక్కినా ఈ కస్టడీ కేసు నమోదు చేయొచ్చన్నారు. ప్రజా పోరాటాలను అణచడానికి మోడీ ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. రాబోయే ప్రమాదాన్ని గుర్తెరిగే ఇటువంటి చట్టాలను బీజేపీ చేస్తోందన్నారు. అమెరికా విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో పడనుందని, అలాంటి సమయంలో ఉద్యమాలు చేయకుండా ఇటువంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారన్నారు. అమెరికా నిరుద్యోగాన్ని భారతదేశానికి ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రజా ఉప్పెన లెగిసి ప్రభుత్వాన్ని దిగ్బంధించే రోజులు దేశంలో రాబోతున్నాయన్నారు. దాని ముందు మోడీ, బీజేపీ ఏవీ



నిలువలేవన్నారు. మరిన్ని ప్రజా, వర్గపోరాటాలు నిర్వహించటమే కోటయ్యకు నిజమైన నివాకులన్నారు. దొంగల కోటయ్య సంస్మరణ సభ సందర్భంగా నవతెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను తమ్మినేని తదితరులు ఆవిష్కరించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, దొంగల కోటయ్య కుమారుడు, ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు, అల్లుడు డాక్టర్ అల్లాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నెల రోజులుగా యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుంది.



**అక్షర కలం/ ప్రతినిధి :**

జగదీష్ రెడ్డి కామెంట్స్ నెల రోజులుగా యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుంది.ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారు.ఎకరానికి 20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది.కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు.కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు.వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్ళం.కనీసం సీజన్ లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం.గతంలో ధాన్యం కొనుగోల్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారు.కమిషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమిషన్లు తీసుకుంటున్నారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్ళ లోను కమిషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు.గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు.ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా.... పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు ఢిల్లీకి వెళ్లి కాళ్ళు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు... రైతులను కాళ్ళు పట్టుకునే దుస్థితి కి తెచ్చారు.మహిళ రైతు పోలీసుల కాళ్ళు ఎందుకు పట్టుకోవాలి. నల్లగొండ నియోజకవర్గం లో మంత్రి పూర్తిగా విఫలం. ధాన్యం కొనుగోళ్లు అంతే... నీళ్ల పరిస్థితి అంతే.. ఇవ్వాళ యూరియా కొరత పైనా అదే పరిస్థితి. దేని మీద మంత్రికి సోయి లేదు. ప్రజలను పట్టించుకోవడం లేదు.ఇంతవరకు జిల్లా పరిస్థితి ని ఇద్దరూ మంత్రులు ఉండి కూడ కనీసం రివ్యూ చేయలేదు.మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానం లో ఉంది.దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకునే రీతిలో మంత్రుల వ్యవహారశైలి ఉన్నది.నల్లగొండ నియోజకవర్గం లో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలి.కెసిఆర్ ఉన్నపుడు ఎరువుల పరిస్థితి ఇలా ఎన్నడూ లేదు. కరోనా సమయం లోనూ హామాలీలు లేకుంటే రైళ్లు పెట్టి హమాలీలను తెచ్చి ధాన్యం కొన్నారు.సీఎం, మంత్రులు సంపాదన పైనే ద్రుష్టి పెట్టారు. ప్రజల కష్టాలపై సోయి లేదు.జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలి.ప్రతి ఎకరాకు కావాల్సిన యూరియా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వనిదే.మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు.కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త.మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దు.అధికారుల ప్రకటన నిజం రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలి.ప్రభుత్వం స్పందించకపోతే రైతుల తరుపున పోరాటాలకు సిద్ధం. అని తెలిపారు.

# సద్దలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**అక్షర కలం ప్రతినిధి**

గురువారం సూర్యాపేట పట్టణంలోని సద్దలచెరువును జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు పక్కన ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగించి అందమైన పూల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ఆదేశించారు.మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం సద్దల చెరువు పరిధి ఎక్కడ వరకు ఉన్నదో మున్సిపల్ కమిషనర్ ను, సద్దల చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి ఎక్కడ ఉన్నదో ఇరిగేషన్ అధికారులను, ఖాళీ ప్రదేశంలో పర్యాటక శాఖ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో పర్యాటకశాఖ ఎ ఈ ని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఇరిగేషన్ డి ఈ పాండు నాయక్, టూరిజం ఎ ఈ మణికంఠ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన గోదావరి

**మంగపేట, ఆగస్టు 21 ( అక్షర కలం ) :**

గత రెండు రోజులుగా విపరీతంగా పెరిగిన గోదావరి గురువారం ఉదయం నుండి తగ్గుముఖం పట్టింది. మంగళవారం, బుధవారం తన ఉగ్రరూపంతో గోదావరి తీర ప్రాంత ప్రజలను భయాందోళనలకు గురి చేసిన గోదావరి గురువారం శాంతించింది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద బుధవారం ఉదయం నుండి గోదావరి నీటి మట్టం క్రమేపీ పెరుగుకుంటూ గురువారం ఉదయం 6 గంటలకు 16.460 మీటర్ల కు చేరుకుంది. గురువారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిలకడగా ఉన్న గోదావరి నీటి మట్టం గురువారం ఉదయం 8 గంటలకు 16.450 మీటర్లకు చేరుకుంది. అక్కడ నుండి క్రమంగా తగ్గుకుంటూ వస్తున్న గోదావరి నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటలకు 15.910 మీటర్లకు తగ్గింది. రెండు రోజులుగా గోదావరి ఉగ్రరూపం దాల్చగా గురువారం ఉదయం నుండి గోదావరి నీటిమట్టం తగ్గుతుండడంతో అటు అధికారులు, ఇటు గోదావరి తీర ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా డ్యూడెనల్ పర్ఫొరేషన్ రోగి ప్రాణాలను కాపాడిన హైదరాబాద్ - మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం

**అక్షర కలం / ప్రతినిధి :**

డ్యూడెనల్ పర్ఫొరేషన్ అనేది డ్యూడెనమ్ గోడలో ు కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో ు రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ (పెరిటోనిటిస్) వస్తుంది. చాలా సందర్భాల్లో డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుంది మరియు ఎక్స్‌రే లేదా సీటీ స్కాన్‌లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగా గుర్తించబడుతుంది.అయితే, అరుదైన సందర్భాల్లో, ఈ పర్ఫొరేషన్ కాలేయం లేదా ఓమెంటం వంటి చుట్టూ ఉన్న నిర్మాణాల కింద దాగి ఉండవచ్చు. దీని వల్ల గుర్తించడం కష్టమవుతుంది, చికిత్స ఆలస్యమవుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే, డ్యూడెనల్ పర్ఫొరేషన్ విస్తృతమైన ఇన్ఫెక్షన్, సెప్సిస్, మల్టీ-ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి కారణాలతో మరణానికి దారి తీస్తుంది.అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ఆశాకిరణం హైదరాబాద్ - మలక్ పేట, యశోద హాస్పిటల్స్‌అద్భుతమైన వైద్య పరిజ్ఞానం మరియు శస్త్రచికిత్సా నైపుణ్యంతో, హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం ఒక అరుదైన దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును విజయవంతంగా గుర్తించి, 22 సంవత్సరాల యువ రోగి ప్రాణాలను కాపాడింది. మర్రిగూడ, తెలంగాణకు చెందిన బుర్రా రంజిత్ అనే రోగి మూడు రోజులుగా కడుపు ఉబ్బరం, జ్వరం, విరేచనాలతో బాధపడుతూ, ఇతర స్థానిక ఆసుపత్రుల్లో ఆక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, పైలోనెఫ్రైటిస్, పారాలిటిక్ ఐలియస్ అనుమానాలతో చికిత్స పొందుతున్నాడు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, అతన్ని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. పరీక్షలో రోగి అప్రమత్తంగా, ఆరోగ్యకరంగా కనిపించాడు. ప్రాణాధార సంకేతాలు: పల్స్ 118 బీట్లు/నిమిషం, బీపీ 100/70 %ఎఎస్త్ర%, శ్వాస రేటు 28 సార్లు/నిమిషం. కడుపు




పరీక్షలో అన్ని భాగాల్లోనూ ఉబ్బరం, నొప్పి కనిపించింది. రెండు రోజుల క్రితం చేసిన సీటీ స్కాన్‌లో స్వల్ప ద్రవం, కుడి మూత్రపిండం చుట్టూ వాపు కనిపించినప్పటికీ ఖచ్చితమైన నిర్ధారణ కాలేదు. హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తిరిగి ఐవి మరియు మౌఖిక కాంట్రాస్ట్‌తో చేసిన సీటీ స్కాన్‌లో, డ్యూడెనమ్ రెండవ భాగం గోడలో 1%ఇ%1 సెంటీమీటర్ల రంధ్రం, కుడి మూత్రపిండం పైభాగంలో కాంట్రాస్ట్ చేరడం, కుడి వైపు ప్లూరల్ ఎఫ్యూషన్ కనిపించాయి. తక్షణమే అత్యవసర లాపరోటమీ చేశారు. ఆపరేషన్‌లో పర్ఫొరేషన్ కాలేయ మూలమోంచు మరియు ఓమెంటం కింద దాగి ఉండి, స్థానిక బిలియరీ పెరిటోనిటిస్‌కు కారణమైంది. శుద్ధి (లావేజ్) చేసిన తరువాత, పెడికిల్డ్ ఓమెంటల్ పాచ్ (%జవశ్రీశ్రీఖఅ-జీశీఅవం తీవజూఖఅతీ%)తో రంధ్రాన్ని మూసి, ఆపరేషన్ తరువాత లీక్ వచ్చే ప్రమాదం ఉన్నందున ఫీడింగ్ జెజునోస్టమీ (%ఖీజీ%) ఏర్పాటు చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకున్నాడు ు మొదటి రోజుకే వెంటిలేటర్ నుంచి బయటపడ్డాడు, రెండవ రోజుకే నడిచాడు, మూడవ రోజు నుండి %ఖీజీ% ద్వారా ఆహారం మొదలుపెట్టాడు. నాలుగో రోజు డ్రైన్‌తో డిశ్చార్జ్ అయ్యాడు, వారం తరువాత మౌఖిక ఆహారం ప్రారంభించాడు, మరో రెండు రోజుల తరువాత డ్రైన్ తొలగించబడింది, ఆరు వారాల తరువాత %ఖీజీ% తొలగించారు."ఈ కేసు సవాలుతో కూడినది, ఎందుకంటే పర్ఫొరేషన్ దాగి ఉండి, సాధారణ రేడియాలజీ లక్షణాలు కనిపించలేదు. సకాలంలో ఇమేజింగ్, ఖచ్చితమైన నిర్ధారణ, సమన్వయపూర్వక శస్త్రచికిత్స రోగి ప్రాణాలను కాపాడటంలో కీలకం అయ్యాయి. రోగి తిరిగి ఆరోగ్యాన్ని పొందినందుకు ఆనందంగా ఉంది" అని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా. వెంకటేష్ శ్రీపతి, %వీదీదీూ, మీా (ాంఎ), వీ.జప్త (ాబతీస్త్రఅఝశ్రీ +ఖరతీశీవత్‌వతీశీశ్రీశీస్త్రఎ), వీహీూా (నూదీ%), కన్సల్టెంట్ సర్జికల్ గాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటో పాంక్రియాటో బిలియరీ సర్జన్ తెలిపారు. ఈ కేసు హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధునిక సర్జికల్ గాస్ట్రోఎంటరాలజీ సేవలు, క్రిటికల్ కేర్, సమగ్ర పునరావాస వైద్యంలో ఉన్న నిబద్ధతను, అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా రోగుల ప్రాణాలను నిలబెట్టే అత్యంత నిపుణులైన గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణుల నమ్మకమైన సేవలకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి - 9705771230/9949998378

# బడి అంటే గుడి లాంటిది, గ్రామంలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుంది కానీ ఊరందరి గుడి బడి మాత్రమే



భగవంతుడి ఆశీర్వాదంతో ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవ చేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయలేకపోవడం

నా దృష్టిలో నేరం

ప్రతి ఒక్కరు కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేయాలి

పేదవాడికి సహాయం చేయాలనే



సామాజిక బాధ్యత ఉన్నప్పుడే సమాజంలో పేదరికం ఉండదు

ప్రతి మండల కేంద్రంలో మొదటి విడతగా ఏడు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తా

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదు

..... గట్టుప్పల్ లో సరస్వతి శిశు మందిర్ భవన ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు

**అక్షర కలం /ప్రతినిధి :**

మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ గారిని ప్రత్యేకంగా అభినందించారు... ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు... సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు.. ధనవంతులు, మేధావులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు... బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరి గుడి బడి అన్నారు... మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు....



## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణలో రోజురోజుకు మరింత తీవ్రమవుతున్న ఎరువుల సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు రసాయనాలు,ఎరువుల శాఖ మంత్రి జే.పీ.నడ్డాకు విజ్ఞప్తి చేశారు.ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు గురువారం ఉదయం నడ్డాతో పార్లమెంట్ లోని ఆయన ఛాంబరులో భేటీ అయ్యారు.వానలు విస్తారంగా కురిసి వరి నాట్లు పడుతున్న ఈ కీలకమైన సమయంలో ఎరువుల కొరత కారణంగా రైతులు పడుతున్న కష్టాలు,బాధల గురించి కేంద్ర మంత్రి నడ్డాకు సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఖరీఫ్ సీజనులో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండగా రైతుల విలువైన కాలమంతా ఎరువుల కోసం క్యూలు కట్టి పడిగాపులు పడాల్సి వస్తున్నదని మంత్రి నడ్డా ముందు ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచందద్రలు తమ ఆవేదన వెలిబుచ్చారు.వ్యవసాయ అవసరాలకు సరిపడు ఎరువులను (యూరియా) తెలంగాణకు వెంటనే అందేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ సురేష్ రెడ్డి, రవిచంద్రలు నడ్డాకు వినతిపత్రం సమర్పించారు.

## ప్రజలకు అందుబాటులో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది

**అక్షర కలం/ భద్రాచలం**



భద్రాద్రి జిల్లా భద్రాచలం మండలం గోదావరి పరివాహక ప్రాంతాలను గురువారం నాడు భద్రాచలం తాసిల్దార్ సందర్శించి, గోదావరి ఉగ్రరూపం దాల్చుతున్న క్రమంలో ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అధికారులకు సహకరించి వారి సూచనలు సలహాలు పాటించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అత్యవసర సేవలను వినియోగించుకోవాలని, ఎగువ కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతి పై ఎప్పటికప్పుడు అప్రమత్తమై అన్ని శాఖల అధికార యంత్రాంగం ప్రజలకై పనిచేస్తుందని, ప్రజలు అధైర్యపడవద్దని, కాలువలు, వాగులు లాంటివి దాటవద్దని, బ్రిడ్జి లపై ప్రజలు ఇష్టానుసారం సెల్ఫీలు దిగవద్దని, దగ్గరగా వీడియోలను తీసే ప్రయత్నం చేయవద్దని, వీటి ద్వారా ఒక్కొసారి ప్రమాదాలు జరుగుతుంటాయని, వీటికి దూరంగా ఉండాలని ప్రజలు గమనించగలరని, మండల ప్రజల అవసర నిమిత్తం మేము మా సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తామని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలియచేశారు.

## భద్రాచలం పాత మార్కెట్ లో అగ్నిప్రమాదం



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గురువారం తెల్లవారు జామున సుమారు ఐదు గంటల సమయం లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి అగ్నిప్రమాదం జరిగినది.. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది, హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నికి ఆహుతి అయిన ఆ గోదాం లో బ్లీచింగ్ బస్తాలు,యాసిడ్స్ బాటిల్లు కాంట్రాక్టర్ నిలువ ఉంచారు.. చాలా కాలంగా వెంటిలేషన్ లేకుండా ఉండడం వలనే అగ్ని ప్రమాదం జరిగిందని పలువురు చెబుతున్నారు.. ఈ ప్రమాద జరగడానికి గల కారణాలు ఏమిటనే కోణంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారని సమాచారం..

## నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమం

**అక్షర కలం/ ప్రతినిధి :**

ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు కార్యాలయ ఆవరణలో పలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందని వారు పేర్కొన్నారు. శాలిగారారం తహసిల్దార్ జమీరుద్దీన్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు, సీసీ సతీష్, లక్ష్మణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ మొదటి వారంలో కేటీఆర్ భద్రాచలం పర్యటన జయప్రదం చేయండి


**అక్షర కలం /భద్రాచలం**




భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండా ఎగరాలి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలిబిఆర్ఎస్ భద్రాచలం మండల విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటన భద్రాచలంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఉంటుందని కేటీఆర్ పర్యటన సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు..గురువారం స్థానిక హరిత హెూటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నికలు జరిగిన గులాబీ జెండా ఎగరాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు, కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు..ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు..

## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సాదర స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డినామినేషన్ కు ముందు పార్లమెంట్ వద్ద కలిసిన రామసహాయం





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ఉప రాష్ట్రపతి పదవికి ఇండియా కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా గురువారం పార్లమెంట్ వద్దకు విచ్చేసిన.. జస్టిస్ బీ.సుదర్శన్ రెడ్డికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సాదర స్వాగతం పలికారు. పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఎదుట నివాళులర్పించడానికి ఇండియా కూటమి మిగతా ఎంపీలతో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా జస్టిస్ కు ఎంపీ రామసహాయం శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారి ఏకైక కుమార్తె.. శ్రీ లక్ష్మీ జన్మ దినోత్సవ సందర్భంగా..

**అక్షర కలం/ప్రతినిధి :**

మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు.. కేక్ కట్ చేసి శ్రీలక్ష్మిని ఆశీర్వదించారు. ఆశ కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం, సత్తయ్య గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కనగల్ తిప్పర్తి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు... అయితగోని యాదయ్య,పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య,వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య.. బొమ్మరబోయి న నాగార్జున రేగట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు



## సీజనల్ వ్యాధుల బారిన పడిన చిన్న పిల్లలకు సత్వర చికిత్స అందించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :**

గురువారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి చిన్న పిల్లల వార్డును ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్న పిల్లలను పరిశీలించిన అనంతరం వారి వివరాలను ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి,చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ముఖ్యంగా జ్వరం తో ఆసుపత్రిలో చేరిన పిల్లలకు సంబంధించి మలేరియా,టైఫాయిడ్ ,డెంగ్యూ కేసుల వివరాలను అడిగారు. సీజనల్ వ్యాధులతో వచ్చిన చిన్న పిల్లలకు తక్షణ చికిత్స అందిం చాలని, ఇందుకు అవసరమైన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ముందు జాగ్రత్తగా ఆసుపత్రిలో ఉన్న మందులు,ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ నగేష్, డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు.

## నేడు. గాదపాడు నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి రానున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**– మాజీ సర్పంచ్" కురసం సత్యనారాయణ".**

**అక్షర కలం/ సింగరేణి:**



సింగరేణి మండలం లో పర్యటించనున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్సింగరేణి మండలం గాదెపాడు నూతన గ్రామ పంచాయితీ భవనం ను లివైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ నేడు ఉదయం 11:00 గంటలకు ప్రారంభోత్సవం ఇచ్చేయనున్నారుకావున సింగరేణి మండలం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు అందరు కూడా విచ్చేసి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కురుసం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**అక్షర కలం? ప్రతినిధి:**

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ కే నర్సింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ అధికారుల,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని,మండపాల వద్దకు రోడ్డు ఏర్పాటు చేయాలని,చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని,నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో, మండల స్థాయి లో ఆర్డీవోలు, డిఎస్పీలు తమ సిబ్బంది చే క్షేత్ర స్థాయి పర్యటన చేపించి తర్వాత కార్య చారణ రూపొందించుకోవాలని, ఎంపీడీవోలతో,గ్రామపంచాయతీ అధికారులతో జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు,ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు. పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో,మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని,నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతిభద్ర లకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది కాబట్టి పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణ కొరకు కొన్ని నిబంధనలు ఉంటాయని,వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని,నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు. నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా, మొబైల్ ఉపయోగించకుండా,నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని,ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులైన కృపాకర్ , రుప్మా రావు, రాజేశ్వరరావు, నరసింహారావు, షేక్ ఫరూక్, పాండురంగ చారి,విజయ్ కృష్ణ,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుతం వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, నిమజ్జనం చేసే సద్దలచెరువు వద్ద ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుపై గుంతలు పూడ్చాలని,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీవోలు, డిఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు,భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృపాకర్, రుక్మా రావు,రాజేశ్వరరావ ు,రమేష్,ఉపేందర్,నరసింహారావు, జయ కృష్ణ, షేక్ ఫరూక్,రవిచంద్ర, ప్రభాకర్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. రూ.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**120 మంది లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ హాజరై.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఇతర నేతలతో కలిసి.. వివిధ నియోజకవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాథపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్.మజీద్, గౌస్, ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్, పాల్గొన్నారు.

# డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖపై మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష




**హైదరాబాద్ /అక్షర కలం :**

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇ.ఎన్.సి. జయభారతి, సి.ఈ. రాజేశ్వర్ రెడ్డి, ఎస్.ఈ. ధర్మారెడ్డి సహా పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. హ్యామ్ రోడ్లు, నేషనల్ హైవేలకు సంబంధించిన అంశాలతో పాటు, ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లపై మంత్రి సమగ్రంగా ఆరా తీశారు.

# రైతులను వెంటాడుతున్న యూరియా కష్టాలు

**నకిరేకల్ నియోజకవర్గం (నార్కట్ పల్లి) అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం పడిగాపులు కాసారు. ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లో నిలబడి ఉన్నారు. ఆలస్యం కావడంతో అలసిపోయి వారి యొక్క ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాలను, వరుసలో పెట్టి వేచి ఉన్నారు. ఉదయం 10 గంటలకు వ్యవసాయ అధికారులు రాగా ఒక ఎకరాకు ఒకటే యూరియా బస్తా ఇస్తామని ఎన్ని ఎకరాలు ఉన్న గరిష్టంగా ఒక రైతుకు ఐదు దుర్య బస్తాల కంటే ఎక్కువ ఇవ్వలేమని చెప్పటంతో రైతులు నిరాశ తో ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా పై ప్రభుత్వం వెంటనే స్పందించి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ షాపులలో తీసుకోవాలి అంటే షాప్ ఓనర్లు పంటలకు ఉపయోగపడే వేరే ఎరువులను తీసుకుంటేనే యూరియా బస్తాలు ఇస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారని గత 20 రోజుల నుంచి ఇలాంటిగా కష్టాలు పడుతున్నామని , గత పది సంవత్సరాలుగా లేని యూరియా కష్టాలు ఇప్పుడే ఎందుకు వస్తున్నాయో తెలియజేయాలని ఎక్కువ సాగు చేసిన రైతులకు ఎక్కువ యూరియా బస్తాలు ఇవ్వాలని రైతులు ఆందోళనకు దిగారు.



# ప్రజల ఆశీర్వాదమే ఇందిరమ్మ ప్రభుత్వానికి బలం : మంత్రి పొంగులేటి








**అక్షర కలం/ తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం : రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి, సంక్షేమ పథకాల అమలుకు ప్రజలే ఆధారం అని, వారి ఆశీర్వాదాలే ఇందిరమ్మ ప్రభుత్వానికి బలం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సుబ్లేడు గ్రామంలో ఆర్అండ్‌బి రహదారి, పీఆర్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం పిండిప్రోలు గ్రామంలో కూడా రహదారి పనులకు శ్రీకారం చుట్టారు. అదే గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఎనిమిదో తరగతి చదువుతున్న 91మంది బాలికలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఆ తరువాత స్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... “ప్రతి గ్రామంలో అభివృద్ధి తగ్గనీయకుండా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టాం. ఇప్పటి వరకు ఏడు లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం. పాత రేషన్ కార్డుల్లో పదిహేడు లక్షల మందిని చేర్చాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం. హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలను నలభై శాతం పెంచాం. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం” అని వివరించారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. “రైతును రాజును చేసే దిశగా, పేదవారికి అండగా నిలిచే విధంగా ప్రతి కార్యక్రమం అమలవుతోంది. ధరణి వ్యవస్థను రద్దు చేసి భూభారతి%-%2025 అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చాం. దీని ద్వారా భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోంది” అని అన్నారు. “ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి పని, ప్రతి సంక్షేమ కార్యక్రమం ప్రజల కోసమే. ప్రజల ఆశీర్వాదమే ఇందిరమ్మ ప్రభుత్వానికి బలం. రాబోయే ఎన్నికల్లోనూ మీ దీవెనలు తప్పకుండాలి” అని పిలుపునిచ్చారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955